కోరుట్ల: పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు, కార్యకర్తలు

రాయికల్: అల్లీపూర్‌లో ప్రచారం చేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్: రేచపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

కోరుట్ల/రాయికల్/సారంగాపూర్, మే 3: పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ సమీపంలో గల మసీదు వద్ద శుక్రవారం నిజామాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. అలాగే, 16, 20వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ గంగాధర్, సజ్జు, కో-ఆప్షన్ సభ్యుడు అన్వర్, నాయకులు పొట్ట సురేందర్, అతిక్, కృష్ణంరాజు, రహీంపాషా, నజీమ్, గంగాధర్, రఘు, సంతోష్, మహేశ్, రవీందర్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్‌లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశమై బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈనెల 5న సాయంత్రం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. అలాగే, బాజిరెడ్డికి మద్దతుగా సింగరావుపేట్, శ్రీరామ్‌నగర్, కురుమపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు కోల శ్రీనివాస్, తిరుపతి గౌడ్ నాయకులు, వెంకటేశం, మహేశ్, ముఖిద్, మల్లేశం యాదవ్, రత్నాకర్‌రావు, సాగర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల పార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, గంగాధర్, యూత్ అధ్యక్షులు రాంచంద్రం గౌడ్, మదన్‌మోహన్, ఎంపీటీసీలు సృజన-సుశిన్, నారపాక రమ, నాయకులు మెరుగు రాజేశం, మల్లేశ్, రవి, రమేశ్, మహేశ్, రాజేశం, రాజు, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: తక్కళ్లపెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మేడిపల్లి: కల్వకోటలో కరపత్రాలను అందజేస్తున్న జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం

మేడిపల్లి/మల్యాల/కథలాపూర్ మే 3: మేడిపల్లి మండలం కొండాపూర్, కల్వకోట, తదితర గ్రామాల్లో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు ప్రచారం చేశారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ద్యావనపెల్లి అభిలాష్, ఆదె లక్ష్మీరాజం, మాజీ ఉపసర్పంచులు బన్నా రాజేందర్, కట్కం భూమేశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ గాజీపాషా తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి, దుంపేట గ్రామాల్లో జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు మామిడిపెల్లి రవి, బొడ్డు బాలు, ఎంజీ రెడ్డి, కేసరి సాయన్న, దొప్పల జలంధర్, ఎం రఫీ, ముంజ దశగౌడ్, జెల్ల రాజు, ఆకుల నర్సయ్య, ఎగ్గారపు లింబాద్రి, శ్రీధర్, ప్రకాశ్, రవీందర్, ముజీబ్, కిరణ్, ఎక్బాల్ పాల్గొన్నారు.


మల్యాల: ముత్యంపేటలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొప్పులకు మద్దతుగా కూతురు ప్రచారం

పెగడపల్లి, మే 3: పెగడపల్లి మండలం కీచులాటపల్లిలో గురువారం రాత్రి పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన కూతురు నందిని, పార్టీ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తపల్లి రవీందర్, పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇరుగురాల ఆనందం, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, రాచకొండ ఆనందం, నాగుల రాజశేఖర్‌గౌడ్, ఇరుగురాల అజయ్, లక్ష్మణ్, షేక్ షకీల్, క్యాస గంగాధర్, లక్ష్మీనారాయణ, కనకయ్య, పద్మ, గంగవ్వ, జమున పాల్గొన్నారు.

గొల్లపల్లి, మే 3: గొల్లపల్లి మండలం రాపల్లి, ఇస్రాజ్‌పల్లి, వెనుగుమట్ల, మల్లన్నపేట గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని, పార్టీ నాయకులు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్, జడ్పీటీసీ జలంధర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లపల్లి: వెనుగుమట్లలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న నందిని

పెగడపల్లి: రాజరాంపల్లిలో..

NOTICE
The Marriage between Maddela Vijay Roy & Bitla Swarna Latha has been Nullified & Void on 12-03-2024 in District Family Court (VI) of Kukatpally, Hyd, Telangana, Case No: FCOP 660/2021.
Cell: 9491568486

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

★ **Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy,** H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as **Mutyala Sree Saketh reddy S/o. Mutyala Sripal Reddy.**
NTK-311452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అగ్ని ప్రమాదంలో వరి చేను దగ్ధం

మెట్‌పల్లి రూరల్, మే 3: ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికొచ్చే సమయంలో అగ్నికి ఆహుతైంది. కోత కోయాల్సిన పొలం కాస్త అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామానికి చెందిన వెంగంటి శ్రీనివాస్‌గౌడ్ ఐదెకరాల 30 గుంటల్లో వరి వేశాడు. కోత కోయాల్సిన పొలంలో శుక్రవారం మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు, బాధితుడు మెట్‌పల్లి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. శకటాలతో వచ్చిన సిబ్బంది మంటలను ఆర్పారు. వరి పూర్తిగా దగ్ధమై, సుమారు రూ. నాలుగు లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు. అలాగే, పొలం పక్కనే ఉన్న ఈతవనానికి మంటలు వ్యాపించగా, సుమారు వంద చెట్లు దగ్ధమైనట్లు గీత కార్మిక సంఘం సభ్యులు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

జగిత్యాల రూరల్, మే 3: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు నిర్వాహకులను ఆదేశించారు. జాబితాపూర్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘ కార్యదర్శి గాజంగి వేణు, నిర్వాహకులు ప్రేమ్‌నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలని వినతి

కోరుట్ల, మే 3: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్నికల శిక్షణ శిబిరం వద్ద శుక్రవారం టీఆర్‌టీఎఫ్ నాయకులు నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిషన్‌ను కలిశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇక్కడ టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయానందరావు, నాయకులు చిన్నయ్య, రణధీర్, శ్రీనివాస్, నాగేశ్వర్, లింగమూర్తి, రవీందర్, బలరాం, తదితరులున్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

వినోద్‌కుమార్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

గంగాధర, మే 3 : మధురానగర్ చౌరస్తాలో శనివారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మధురానగర్ చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌ను అభివృద్ధి చేసే బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపుకోసం కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ శ్రీరాం మధుకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్‌రెడ్డి, నాయకులు మహేశుని ఈశ్వరయ్య, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, ఆకుల మధుసూదన్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, పంజాల ఆంజనేయులు, నాగారపు సత్యనారాయణ, లింగాల దుర్గయ్య, దోమకొండ మల్లయ్య, గంగాధర కుమార్, సముద్రాల అజయ్, రేగుల తిరుపతి, చిలుముల సుధాకర్, గంగాధర మోహన్, గంగాధర్ వేణు, గంగాధర నగేశ్, కార్యకర్తలు ఉన్నారు.

దొంగలకు దేహశుద్ధి

మేడిపల్లి, మే 3: భీమారం మండలం దేశాయిపేట గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం రాత్రి ఇద్దరు యువకులు చొరబడి అమ్మవారి ఆభరణాలు దొంగిలించారు. పరుగులు తీస్తుండగా గమనించిన స్థానికులు వారిని వెంబడించి రంగాపూర్ గ్రామంలో పట్టుకున్నారు. వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మల్యాల, మే 3: చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కొండగడప గ్రామానికి చెందిన ఆలకుంట ఉపేందర్ (30) కుటుంబంతో వచ్చి కొండగట్టులో నివసిస్తున్నాడు. ఉపేందర్ తన కాంప్రెషర్ ట్రాక్టర్ (ఏపీ 05 బీసీ 3421)తో మ్యాడంపల్లి గ్రామ శివారులోని ఓ గ్రానైట్ క్వారీలో బండలకు చిధ్రాలు వేసేందుకు కాంట్రాక్ట్ తీసుకున్నాడు. శుక్రవారం ఉపేందర్ మ్యాడంపల్లిలో బండలకు చిధ్రాలు వేసేందుకు ఉపయోగించే ఇనుప రాడ్‌లను సానపడుతున్న క్రమంలో చక్రం విరిగి ఓ ముక్క ఉపేందర్ ఛాతిలోకి బలంగా దూసుకుపోయింది. గాయం కావడంతో వెంటనే జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉపేందర్ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

కష్టపడి చదివితే విజయం మీదే

కమాన్‌చౌరస్తా, మే 3 : పదో తరగతిలో ఫెయిల్ అయ్యామని నిరాశ, నిస్పృహకు లోనవద్దని, 30 రోజులు కష్టపడి చదివితే తప్పకుండా పాస్ అవుతారని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. కరీంనగర్ జడ్పీ క్వార్టర్లలోని పంచాయతీ రాజ్ రిసోర్స్ సెంటర్‌లో శుక్రవారం పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఫెయిల్ అయిన 421 మంది విద్యార్థులు అందరూ తప్పకుండా పాస్ అవుతారనే విశ్వాసం తనకు ఉన్నదన్నారు. తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. డీఈవో జనార్దన్ రావు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

మెట్‌పల్లి, మే 3: పట్టణంలో శుక్రవారం ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 1.50 లక్షలు తీసుకెళ్తుండగా పట్టుకొని ఎన్నికల విభాగం అధికారులకు అప్పగించారు.

పసుపు ధరలు

మెట్‌పల్లి, మే 3: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 15,111, కనిష్ఠంగా రూ. 8,556, గోళ రకం గరిష్ఠంగా రూ. 14,014, కనిష్ఠంగా రూ.10,200, పసుపు చూర రకం గరిష్ఠంగా రూ. 12,666, కనిష్ఠంగా 12,012 పలికింది. ఇప్పటి వరకు మార్కెట్‌లో 28125 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

పిచ్చికుక్కల దాడిలో 14 మందికి గాయాలు

రాయికల్, మే 3: పట్టణంలోని కేశవనగర్ కాలనీలో శుక్రవారం ఉదయం పిచ్చికుక్కలు బీభత్సం సృష్టించాయి. కాలనీలో తిరుగుతున్న 14 మందిపై దాడి చేయగా గాయాలయ్యాయి. బాధితులను ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి చికిత్స చేయించారు.

అంజన్న హుండీల లెక్కింపు

మల్యాల, మే 3: కొండగట్టు అంజన్న ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో 12 హుండీలను శుక్రవారం లెక్కించగా 36 రోజులకు గానూ నగదు రూపేణ రూ. 88,03,608 వచ్చినట్లు దేవాదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఇన్‌చార్జి ఈవో చంద్రశేఖర్ తెలిపారు. మిశ్రమ బంగారం 41 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 510 గ్రాములు, విదేశీ కరెన్సీ 27 నోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హుండీ లెక్కింపు పరిశీలకురాలు కవిత, ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీరాజం, సంపత్, సిబ్బంది ధర్మేందర్, యాదగిరి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ఉమామహేశ్వర్‌రావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల కోసం హోం ఓటింగ్


ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధుడు

జగిత్యాల, మే 3: వృద్ధులు, దివ్యాంగుల కోసం హోం ఓటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 కంటే ఎక్కువ అంగ వైకల్యం ఉండి, ఇంట్లోంచి బయటకు రాలేని వారు ఇంట్లోనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా 36 టీములను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నేటి నుంచి రెండు రోజులపాటు హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కోరుట్ల, జగిత్యాల, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో 849 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో కోరుట్ల నియోజకవర్గంలో 216, జగిత్యాల నియోజకవర్గంలో 374, ధర్మపురి నియోజకవర్గంలో 259 మంది హోం ఓటింగ్ వినియోగించుకోనున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 320 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మల్యాల, మే 2: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటూ అసత్య ప్రకటనలతో కూడిన ఆరోపణలు చేసిన బీజేపీ నాయకురాలు రాణిరుద్రమపై మల్యాల పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వెల్మ కృష్ణారెడ్డి, కట్కం వినయ్‌కుమార్, శనిగరపు తిరుపతి, కోరెపు వెంకటేశ్, నక్క అనిల్, తాళ్ల హరినాథ్ తదితరులున్నారు.

క్రీడా సామగ్రి అందజేత

జగిత్యాల రూరల్, మే 3: జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే 13 వేసవి శిక్షణ శిబిరాలకు జిల్లా యువజన, క్రీడల అధికారి కోరుకంటి రవికుమార్ శనివారం క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ శిబిరంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శిక్షణ శిబిరాల నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేస్తున్న జిల్లా యువజన, క్రీడల అధికారి రవికుమార్

బాజిరెడ్డిని ఆశీర్వదించండి

- కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీ అందించండి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృత ప్రచారం

మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, మే 3: బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఈ లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు పిలుపునిచ్చారు. పట్టణంలోని 23, 24, 25, 39వ వార్డుల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థించారు. అలాగే, ఈనెల 5న నిర్వహించతలపెట్టిన కేసీఆర్ రోడ్‌షోకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సబ్బండవర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏజెండాగా ఉండేదన్నారు. ఉచిత బస్ మినహా.. కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. నారి న్యాయ్ ద్వారా ఏటా మహిళకు రూ.లక్ష ఇస్తామంటూ అమలు కానీ హామీలు ఇస్తున్నారంటూ కాంగ్రెస్‌పై మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు తొడుదొంగలేనని విమర్శించారు. మహిళలకు రూ.2,500, రూ.4వేల పింఛన్ పెంపు హామీలు ఏమైందని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆదివారం నిర్వహించే కేసీఆర్ రోడ్‌షోకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఆనంద్‌రావు, పవన్, రాజ్‌కుమార్, చందాపృథ్వీ, రాజ్ కుమార్, తొలి ప్రేమ శ్రీనివాస్, శరత్‌రావు పాల్గొన్నారు.

మసీదుల వద్ద ప్రచారం

జిల్లా కేంద్రంలోని పురాణిపేట జామా మసీదులో శుక్రవారం ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ముస్లింలను కలిశారు. కారు గుర్తుకే ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఐదేళ్లు వెనక్కి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్లలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం

దుకాణాదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మే 3: కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి ఐదేళ్లు వెనక్కి వెళ్లిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి మాటలను వైద్య పరిభాషలో పాథలాజికల్ లయ్యర్ అని పిలుస్తారని, ఏమాట మాట్లాడిన అబద్ధాలు వస్తాయని ఎద్దేవా చేశారు. పదేళ్లు కష్టపడి అభివృద్ధి చేసుకున్న తెలంగాణ రేవంత్‌రెడ్డి పాలనలో విధ్వంసానికి గురైందన్నారు. ప్రజలు నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో విసిగి వేసారి పోయారని, బీఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పట్టణంలోని పలు వ్యాపార, వాణిజ్య దుకాణాదారులను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, సజ్జు, గందం గంగాధర్, నాయకులు అన్వర్, జాల వినోద్‌కుమార్, క్యాతం సృజన్, మహేశ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

- పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- ఐదు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, మే 3: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపునిచ్చారు. మెట్‌పల్లి మండలం రామలచ్చక్కపేట, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, సత్తక్కపల్లి, రాజేశ్వర్‌రావుపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించాలని సూచించారు. పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని, రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో భారీగా ఆదాయాన్ని ఆర్జించినప్పటికీ, నిధుల కే